అమ్మాజీ

వి హెచ్చార్ సుంకర

అలిగిన ప్రకృతి కన్య ధరించిన నల్లని వస్త్రంలా వ్యాపించి వుంది చీకటి! ముసురుతున్న జ్ఞాపకాల అలల్ని కండక్టర్ గొంతు చెల్లాచెదురు చేసేసింది. "సార్! ఓగిరాల..ఓగిరాల!"

అప్రయత్నంగా బస్సు దిగిపోయాను. ఎటెళ్ళాలో తోచలేదు. సందిగ్ధంగా నిలబడిపోయాను. మసక వెలుతురులో చెట్లు జాత్తు విరబోసుకున్న దెయ్యాల్లా వికృతంగా వున్నాయి! ఆగిన బస్ శబ్దానికి మెలకువ వచ్చినట్టుంది. చెట్టు మొదట్లో నిద్రపోతున్న కుక్కొకటి నావంక చూసి మొరుగుదామనుకుని బద్ధకించి మళ్ళీ నిద్రలోకి జారుకుంది. దూరంగా ఎవరో వేసుకుంటున్న చలిమంట తాలూకు ఎర్రని కాంతి నా మనసులాగే వుందనిపించింది. 'ఉయ్యూరు' వెడదామనుకున్న నేను అసలక్కడ దిగకుండా వుంటే బాగుండేదేమోనన్పించింది.

అదీ ఓ క్షణమే!

అయినా ఇప్పుడు చేయగలిగేదేమీ లేదు.

పాలెం వెళ్ళాల్సిందే.

నా కలల శిథిల సమాధిని ఓసారి దర్శించాల్సిందే.

దిగజారిపోయిన నా వ్యక్తిత్వం నాకే వింతగా వుంది.

జన్మలో అసలామె ముఖం చూడకూడదనుకున్నాను.

ఆమె జ్ఞాపకాల శకలాలను సంపూర్ణంగా సమాధి చేసేశానమనుకున్నాను.

కానీ..ఇప్పుడిలా..

అంటే! ఆమె ..ప్రేమ..ఇంకా నా మనసులో సజీవంగానే వున్నట్టా?

'ఆమె'..నేను 'ప్రేమాజీ!' అని ముద్దుగా పిల్చుకున్న 'అమ్మాజీ'.

ఎన్నెన్ని ఆశల హర్మ్యాలు కట్టించింది నాతో-

అయిదు సంవత్సరాల స్నేహపర్వం పరిమళించి ప్రేమపర్వంగా మారి నా జీవితాన్నిలా కాటేస్తుందని.. కలలో కూడా వూహించలేదు!.

టెన్త్ క్లాసు నుంచి డిగ్రీదాకా ఎంత అందమైన రోజులవి! ఎంత చిలిపిదనం! ఎంత స్వచ్ఛత!

పాలేనికీ వల్లూరికీ మధ్య దూరం రెండు మైళ్ళు. తనకి సైకిల్ వుంది. నాకు సైకిలున్నా నడకే ఇష్టంగా వుండేది. పచ్చని పొలాల మధ్య పరచిన తివాచీలా వుండేది దారి. అడుగు పెడితే ఆ రెండు మైళ్ళ దూరం ఎంత హాయిగా తిరిగిపోయేదో?

కాలగమనమే జ్ఞాపకముండేది కాదు. రెండు వూళ్ళ మధ్య అమ్మగారి చెరువు. జటప్రోలు రాజాగారి అంతఃపుర కాంతలు ఆ చెరువులో స్నానాలు చేసేవారట! చెరువు మధ్యలో చెక్కుచెదరని శిలా మండపం. తూర్పు దిక్కున అందంగా చెక్కిన పాలరాతి మెట్లు. మరో పక్కగా కళాత్మకంగా నిర్మించిన రాజ వంశీకుల సమాధులు. వాటిని కాపాడుతూ నిర్మించిన సుందరమైన మండపాలు. చారిత్రక ఆధారాలన్నట్టు అలాగే నిలిచి వున్నాయి ప్రకృతికే సాగసులద్దుతూ. ఆ చెరువుకట్ట ఎక్కగానే అల్లంత దూరాన దర్శనమిచ్చేది ఠీవిగా వున్న కోట. దాని పక్కనే మా కాలేజీ భవనం.

బి.ఏ. సెకెండియర్‌లోనే 'ఆమె' నాటిందో ప్రేమాంకురాన్ని నా గుండెల్లో. అప్పటి వరకూ ఆట పాటలతో, అమాయకంగా పయనించిన మా స్నేహ నౌకకు ఒక గమ్యం, ఒక తీరం లభించినట్టైంది.

ఆరోజు...

నడుచుకుంటూ చెరువు దగ్గరకొచ్చేస్తుంటే ఆమె సైకిల్ బెల్ విని వెనక్కి తిరిగి చూశాను. ఉదయాన్నే తలంటిపోసుకున్నట్టుంది వున్నమి చంద్రుని చుట్టూ కమ్ముకుంటున్న కారుమబ్బుల్లా గాలికి ఎగిరిపోతున్న ఆమె కురులు. ఎర్ర బోర్డరున్న చిలకపచ్చ పావడా, జాకెట్ మీద శాంతికేతనంలా ఎగురుతున్న తెల్లని ఓణీ! ఆ రంగుల కలయికను చూస్తూనే అప్రయత్నంగా-

'అమ్మాజీ! భారతమాతాజీ!' అనేశాను.

సైకిల్ ఆపి దిగి-

"అదేంటి రవి బాబూ! అందమైన అమ్మాయిని అమాంతం మాతను చేసేశావ్?" అంది.

భయమేసింది. తనెక్కడ అపార్థం చేసుకుందోనని.

"సారీ అమ్మాజీ! నీ డ్రెస్ చూసి.."

"అదా! మార్నింగ్ అద్దంలో చూసుకుంటే నాకూ అలాగే అనిపించింది.ఇంకెవ్వడూ ఈ కాంబినేషన్.."

"వో..వో..చాలా బాగుందీ డ్రెస్! ఈ పచ్చని పొలాల మధ్య రెపరెపలాడుతున్న జాతీయజెండాలా.."

"అంతేనా?" నవ్వేసింది.

ఆ నవ్వెంత స్వచ్ఛంగా, అందంగా వుందో!

"సరే గాని రవి బాబూ! నేను కూర్చుంటాను. నువ్వు సైకిల్ సారథివైపోకూడదూ.."

"అమ్మో! ఇంకేమైనా వుందా? ఈ సీన్ సాయంత్రానికల్లా షాట్ బై షాట్..మమాళ్ళో.."

"అంత భయమా?"

"భయమని కాదు..వద్దు..నువ్వెళ్ళిపో.."

నా గొంతు నాకే విచిత్రంగా వుంది.

"ఏయ్! పిరికి బాబూ! అందమైన ఆడపిల్ల..అప్పరిస్తుంటే.."

"వద్దు..వద్దు..ప్లీజ్!" కంగారు మొదలైంది. "ఏదో తరగతి దాకా నీ సైకిల్ మీదేగా వచ్చింది! మరివ్వడేమైందేమిటి?"

'అవ్వడంటే..ఈ అమ్మాయి..'కుమారి' కాదు కదా!"

"ఓహో! తమరు ఆ రూట్లో వచ్చారా?"

"ఇవ్వాళ..'అదే!'..చెప్పలేను కానీ..పొత్తి కడుపులో నెప్పింకా తగ్గలేదు. అందులో ఎదురు గాలి కదా.. సైకిల్ తొక్కాలంటే.."

మూడు రోజులు..కాలేజీకి..ఎందుకు 'దుమ్మా' కొట్టిందోఅర్థమైనా..ఆమెను దగ్గరగా తాకాలంటే సంకోచం. "ప్లీజ్ రవిబాబూ! ఇవ్వాళ అన్నయ్యా, బోస్, నిర్మల కూడా రావడం లేదు. ఎవరూ చూడర్లే!"

ఇక తప్పదనిపించింది. ముందుకొచ్చి నా బుక్స్ కూడా తనే తీసుకుంది.

"వీ కీర్‌ఫుల్! అసలే గతుకులు"

నా మాటలు పట్టించుకోకుండానే క్యారియర్ మీద సెటిలై పోయింది. నెమ్మదిగా కదిలింది సైకిల్. గుండె మాత్రం ఎందుకో అదురుతున్న ఫీలింగ్. వెనుక ఏదో నూతన స్వర్గ! తాకీ తాకని మెత్తని స్వర్గ. గొంతు తడారిపోయిన ఫీలింగ్. మనసుకు కళ్ళెం వేయబోతుండగా..జరిగిపోయింది.

"గోతిలో పడిపోయిన ముందు చక్రం..ఆ మాంతం గాల్లోకి తేలిపోయింది. ఫలితం! ఇద్దరం పంట కాల్వలో..ఆమె క్రింద..ఆమె పైన నేను!..గుండె గొంతుకలోకొచ్చేసింది. ఆమె పూర్తిగా తడిసిపోయింది. చేయి అందించి నిలబెట్టాను. వర్షంలో తడిసిన 'జాతీయపతాకం'లా వుంది. ఏం చేయాలో అర్థం కాలేదు. గుండె నిండా గాభరా,

"ఏయ్ రవీ! కావాలనే పడేశావు కదూ!" ఆమె సీరియస్‌నెస్‌కి అదిరిపోయాను.

"నీమీదొట్టు" ముందున్న గొయ్యి కన్పించలేదు.

అందమైన అమ్మాయి వెనకుంటే ముందున్న గొయ్యి కూడా కన్పించదన్నమాట!

"సారీ..సారీ..సోసారీ..ఇప్పుడెలా? ఏం చేద్దాం?"

"చేసిందంతా చేసి..సారీ..సారీ అంటే సరిపోతుందా?"

"నువ్వు..అక్కడ మంటపంలో కూర్చో..నేనెళ్ళి మీ అమ్మగారినడిగి..పొడి బట్టలు.."

"మా ఇంటికెళ్ళి..మీ అమ్మాయిని పంట కాల్వలో పడేశాను, ఇప్పుడామె ఒంటికి అతుక్కుపోయిన బట్టల్తో ఖజురహో శిల్పంలా వుంది. మీరు వేరే బట్టలిస్తే అవి తీసేసి, ఇవి కట్టి.." ఫక్కున

ఆంధ్రజ్యోతి సంస్థనుంచి వెలువడుతున్న పిల్లల మాసపత్రిక

ఎన్నో గొప్ప కథలు, సీరియల్స్, పోటీలు, విజ్ఞాన, వినోద రచనల రంగులరాట్నం!

బాలజ్యోతి

52 పేజీలు, రూ: 7-00 మాత్రమే!

నెల నెలా బాలజ్యోతి కొనండి! ఎన్నెన్నో అద్భుతాలు కనుగొనండి!!

నవ్వేసింది.

అప్పుడు చూశాను. పూర్ణ వికాసంతో ఎగసిపడుతున్న ఆమె ఎద అందాల్ని. ఎండిపోయిన వదీ పాయల్లా అందంగా వున్న ఉదర భాగాన్ని.

"ఏయ్..చిలిపి చివ బాబూ! ఎక్కడ చూస్తున్నావ్?"

"అదే..అదే..నీ ఓణీకేదో అంటుకుంటే.."

"చూపుల్తోనే తీసేయాలనా?" పెదాలు బిగించి నవ్వుతోంది. తడబడ్డాను "కాదు..కాదు" అంటూ.

ఆమె ఎద మీద అంటుకున్న గడ్డిపరకల్ని దులపబోయి– షాక్ కొట్టినట్టు నిలబడిపోయాను.

"ఏంటీ! బెల్లం కొట్టిన రాయిలా..వేనుక నడుం మీద ఏదో పాకుతోంది చూడు..జలగేమో?" అంటూ వెనక్కి తిరిగి నిలబడింది. చూస్తే నిజంగా 'జలగే'! నిజం చెబితే భయపడుతుందని

"జలగ కాదులే! చేపపిల్ల.." అంటూ ఎడం చేతితో తన భుజం పట్టుకుని, కుడి చేత్తో తన బ్లౌజుకూ, పావడాకు మధ్యనున్న ప్రాంతంలో గట్టిగా పట్టుకున్న జలగను లాగేయబోయాను. ఎంత గట్టిగా పట్టేసిందో! ఒక పట్టాన వూడలేదు. తడి చేతుల మూలంగా జారిపోతోంది. నాకు కంగారెక్కువైపోయింది. ఆ కంగారులో నా ఎడం చేయి ఎక్కడికెళ్ళిపోయిందో గుర్తులేదు. ఆమె యవ్వన కలశం మీద బిగిసిన నా చేతిమీద తన చేయి.. కళ్ళ ముందు మెరుపులే మెరుపులు. ఆమె జడ పక్కగా నా పెదవులు ఎప్పుడు చోటుచేసుకున్నాయో గుర్తులేదు.

"రవి బాబూ!ఐ..లవ్..యూ.."

ఏదో తెలియని మైకం..తెలియని ఆరాటం చుట్టుముట్టేశాయి. ఎప్పుడు తను నాకు అభిముఖంగా తిరిగిందో, నా పెదవులెప్పుడు ఆమె అధరాల్ని బంధించాయో? క్షణాలు..నిమిషాలు. సిగ్గుల మొగ్గలా తను..రగులుతున్న "కొలిమిలా" నేను".

"నా మాటలు వినిపించాయా?"

"ఐలవ్యూ రవీ!"

"ఐ టూ" అనబోయి, ఆగిపోయాను. కంఠంలో ఏదో అడ్డుపడిన ఫీలింగ్. చెల్లాచెదరైన వుస్తకాలను సర్దుకుని నెమ్మదిగా స్నానాల రేవు దగ్గరున్న మంటపం దగ్గరకు చేరిపోయాం.

"రవీ! మాట్లాడవే? నేనంటే నీకిష్టం లేదా?"

ఏం చెప్పాలో నాకు తోచలేదు. అందాల అమ్మాయి అమ్మాజీ కరుణతో వరాలిస్తానంటే కాలదన్నుకుంటావా? కానీ.. "ఐడోన్ట్నో యువర్ 'కానీస్' అండ్ 'గీనీస్'. ఐలవ్యూ..అంతే! ముందు తమరీ మ్లాజ్ హుక్స్ తీసి పాయం చేస్తే కొంచెం వాష్ చేసుకుంటా".

అప్పటికే బురదతో నిండిపోయిన ఆమె ఓణీ మెట్ల మీద నిస్సహాయంగా పడిపోయి వుంది. అచ్ఛాదన లేని ఆమె బ్లౌజ్ లోపల, నిండుగా, ఎత్తుగా.."

చూపుల్ని బలవంతాన మరల్చుకొని వణుకుతున్న చేతుల్తో రెండు హుక్స్ తీశాను. మరో హుక్ తీద్దామని ట్రై చేస్తుండగా..

"ఇంకా అవలేదా?" అంటూ ఆమె ఇటు తిరగడం, తడిసిపోయి వున్న పాల రాయి స్లిప్పవడం..ఆమెతో పాటు మండపం పక్కనున్న పచ్చిక మీద పడిపోవడం తృటిలో జరిగిపోయాయి.

ఒకరి కౌగిలిలో మరొకరం! ఏవేవో కొత్త లోకాల్లో విహరిస్తున్నట్టుంది. అలా ఎంత సేవుండిపోయామో గుర్తే లేదు. అందిన చోటల్లా ముద్దులే.. ముద్దులు.. ఆర్తిగా.

"పన్నిక బట్టలు ఉతుక్కోవీయవా?" చెవిలో గుసగుసలాడింది.

అందమైన సుందర స్వప్నం కరిగిపోయినట్టైంది. అప్పటిదాకా పట్టిపీడిస్తున్న సంకోచం పటాపంచలైపోయింది.

"ఐ లవ్ యూ..ప్రేమాజీ!" అమాట వింటూనే నా పెదవుల మీద మీద తన పెదవులతో అంగీకార ముద్రను మరోసారి వేసింది.

"ఎలాగైనా ఈ కలను నిజం చేసుకుంటాను" ఆమెను పొదివి పట్టుకుని చెవిలో గుసగుసలాడాను.

"వాకైతే ఎలాంటి అనుమానం లేదు. టిన్ క్లాసు మంచీ నువ్వంటే నాకిష్టం. కానీ బెంగాలీ బాబులా..ఈ రవిబాబు సీరియస్ టైప్ కదా! అందుకే నా ప్రేమని నాలోనే దాచుకున్నాను. కావాలంటే నిర్మలని అడుగు. నీగురించి ఎన్నడేమనుకున్నానో డైరీలా చెబుతుంది. అయినా మన కులాలు ఒక్కటే కదా! అస్తులంటావా! అవేమీ పెద్ద అడ్డంకులవుతాయనుకోను. డిగ్రీ పూర్తవగానే హైదరాబాద్ వెళ్ళిపోయి, ఉద్యోగాలు వెదుక్కుంటూ..ఆ తర్వాత పెద్దలకు చెప్పి..సిగ్గుతో మొగ్గయిపోయింది పెళ్ళి ప్రసక్తి రాగానే.

'మరి అప్పటిదాకా మన విషయం మన గుండెల్లోనే దాచుకుందాం".

"అలాగే బుచ్చి బాబూ! కానీ నిర్మల గుండెల్లో కూడా మన విషయం నిండి పోయింది కాబట్టి దాన్ని కూడా మనం చెప్పేంత వరకూ దాచుకోమని రిక్వెస్ట్ చేద్దాం సరేనా!"

'సరే అలాగే చేద్దామని నీ పెదాల సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను".

ఎన్ని సార్లు ముద్దు పెట్టుకున్నా దాహం తీరడం లేదు. నాలో ఉబుకుతున్న కాంక్షను గమనించినట్టుంది–

"అబ్బాయి గారు ఆవేశంలో వున్నట్టున్నారు, అలాంటి ఆలోచనలన్నీ ఆ తర్వాతే.." నా చెవి కొరికి చిన్నగా చెప్పింది.

కానీ..

అనుకున్నట్టు మా ప్రేమ విషయం మా గుండెల్లోనే దాగిపోలేదు. ఫైనలియర్ అయిపోయింది. ఓ వేసవి రోజున దుమారం మొదలైంది. కబురు చేస్తే వాళ్ళింటికి వెళ్ళాను.

అమ్మాజీ హిస్టీరియా వచ్చినట్టు బిహేవ్ చేయసాగింది..

"నీ మొహానికి నన్ను ప్రేమించే ధైర్యమొచ్చిందా? అసలు నువ్వో మనిషివేనా? ఏమాత్రం అభిమానమున్నా మళ్ళీ నాకు కన్పించకు. ఒకవేళ కన్పించావా బందరు కాల్వలో దూకి ఆత్మహత్య చేసుకుంటాను, గెటౌట్ అండ్ గెట్ లాస్ట్!" ..

ఏం జరిగిందో అర్థం కాని నేను శిలా విగ్రహంలా బిగుసుకుపోయాను. అమ్మాజీ అమ్మ నాన్నలు నన్ను ఓ దోషిని చూస్తున్నట్టు చూస్తున్నారు. ఊరు వూరంతా నన్ను అవమానించినట్టు ఫీలయ్యాను. ఆ రాత్రే వూరొదిలేశాను. అప్పుడు ఒట్టుపెట్టుకున్నాను. మళ్ళీ..జీవితంలో ఆమెను గానీ.. ఆ వూరిని గానీ ఛస్తే చూడకూడదని!"

*** *** ***

ఆలోచనల మధ్య అక్కడికెప్పుడొచ్చానో తెలియలేదు. అలవాటైన నా పాదాలు 'అమ్మాజీ' స్టడీ రూమ్ ముందుకొచ్చి ..ఆగిపోయాయి. గది తలుపులు సగం తెరిచే వుననాయి. లోపల్నించి నన్నగా ఏడుపు.

అమ్మాజీ కంఠాన్ని పోల్చుకున్నాను. నిర్మల సముదాయిస్తోంది. అలాగే నిలబడిపోయాను.

గ్లామరు పెంచిన సైఫ్ ఆలీఖాన్

సినిమాలు లేక ఖాళీగా గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుని కనబడిందల్లా తినేసి పొట్ట పెంచుకుని కూర్చోకుండా ఎప్పుడు సరైన ఆహారం తీసుకుంటూ గ్లామరు తగ్గకుండా చూసుకుంటున్నాడు సైఫ్ ఆలీ ఖాన్. ఎప్పటికైనా సైఫ్‌కున్న టాలెంటుకి గాను దేశం గర్వపడేంత నటుడై తీరాతాడనీ, దానికి గాను తన వంతు కృషి తాను చేస్తున్నాననీ అమృతాసింగ్ బల్ల గుద్ది మరీ చెబుతోంది.

"నిమ్మీ! రవిబాబెలా వున్నాడో! అతణ్ణి ఎంతగా అవమానించావో తెలుసుగా! అతనీ వూర్లోనే వుండుంటే.. మా అన్నయ్య ఈ పాటికి చంపేసుండేవాడే. అతని క్షేమం కోసమే నా ప్రేమను చంపుకుని అనరాని మాటలన్నాను" వెక్కిళ్ళ మధ్య కంఠం వూడుకుపోయింది.

"నువ్వూరుకో..నేను రవికి లెటర్ రాస్తాను".

"నో..నో..అతనికేమీ తెలియకూడదు. అతనీ జన్మలో నా పాపిష్టి ముఖాన్ని చూడకూడదు".

అప్పుడు చూశాను చాటుగా ఆమె ముఖాన్ని.

అందమైన ఆమె ముఖం నగం కాలిపోయి..వికృతంగా..!

ఎక్కడో డైనమైట్ పేలిన శబ్దం. ఎక్కడో కాదు నా గుండెల్లోనే. ఆమె దుస్థితికి కారణం నేను. ఆమె ప్రేమను శంకించిన నేను అల్పజీవిని.

"నువ్వనలు కుంపటి మీద ఎలా పడ్డావే?" నిర్మల కంఠంలో ఆవేదన.

"నేను రవిని అవమానించి పంపేసినా మా అన్నయ్య రోజూ తనని అసహ్యంగా తిడుతూ.. నన్ను రెచ్చగొడుతూ వుండేవాడు. వాడి సంగతి తెలుసుగా..వాడో మృగం. నన్నెన్ని మాటలన్నా సహించేదాన్ని. ఆరోజున రవిని వాడలా తిడుతుంటే సహించలేకపోయాను. నా ప్రేమమూర్తిని కించపరిచే అధికారం వాడికెవరిచ్చారు చెప్పు? నన్ను చంపినా బాధ లేదనుకున్నాను. తిరగబడ్డాను. "ఎస్! రవే నా భర్త..అతనితో కాపురం కూడా చేశానని" చెప్పి నా కసి తీర్చుకున్నాను. తోడబుట్టిన దాన్నని కూడా మర్చిపోయి..

"ఆ రవి గాడు..నీ అందాన్ని చూసే కదా ప్రేమించింది? అదే లేకపోతే.." అంటూ అసహ్యంగా తిడుతూ నా ముఖాన్ని బలవంతంగా కుంపటిలో..

"అమ్మాజీ!"

దిక్కులు పిక్కటిల్లేలా..అరవాలనుకున్నాను. అంతకంటే వేగంగా పోయి ఆమెను నా అక్కున చేర్చుకున్నాను. ఆమె కాలిపోయిన ముఖం మీద లాలనగా నా పెదాలు...

ప్రకృతి..వికృతి..

"అవల్పం, అవక్రమైన ప్రకృతి ఆమైతే–
పలాయనం చిత్తగించిన నేను ఓ వికృతి'.'

ఆమె కన్నీటిని నా పెదాలతో తుడిచేశాను. నిర్మల ఏదో చెప్పబోతుంటే నమస్కరించాను. ఏమీ చెప్పవనవసరం లేదని. మరు నిమిషంలో నేనూ, ఆమె పొలాలకడ్డంగా..

తెలవారకముందే మా గమ్యాన్ని చేర్చే బస్‌ని క్యాచ్ చేయాలని.

దూరంగా ఆకాశంలో మెరుస్తున్న వేగుచుక్క సాక్షిగా నా కళ్ళకు వెలుగు ఆమేనన్న నా భావన అర్థమైనట్టు ఆమె చేతి స్పర్శే చెప్పింది.

"ఐలవ్‌యూ ప్రేమాజీ"అంటే–

"ఫరెవర్ రవీజీ" అంది నా అమ్మాజీ.

స్టేటు మార్చిన నగ్మా

తెలుగులో ఓ వూపు వూపి, తమిళంలో పేరు తెచ్చుకుని, శరత్ కుమార్‌తో ప్రేమాయణం సాగించి, చివరికి బెడిసికొట్టి ముంబయ్ చేరిన నగ్మా ఇక పూర్తిగా దక్షిణాదిని వదిలేసినట్టేనని చెబుతోంది. చాలా కాలం తర్వాత మళ్ళీ హిందీలో మొదటిసారిగా డేవిడ్ ధావన్ సినిమాలో చేస్తున్న నగ్మా ఎక్కడెక్కడో తిరిగి మళ్ళీ హిందీలోకి వచ్చేసరికి సొంత ఇంటికి వచ్చినట్టుగా వుందని అంటోంది.

విన్నపాలు

గ్రహ శకలాల ధూళి నా మొహాన పౌడర్‌లా రాలుతోంది సీమాంతర సమయంలో ప్రాణధార ధాతువా అది – మారినర్లు అపోలోలు వైకింగ్‌లు నాయేజర్లు యూలిసిస్‌లు జట్టుకట్టినట్టున్నారు నా పూర్వీక కీర్తిశేషులతో కలిసి బాయ్ జోన్ సంగీతాన్నందిస్తో ఏయే దేశాలు తొక్కి వొచ్చానో గాని ఎందుకేనా మంచిది కదుక్కోనివ్వండి షాంపేన్‌తో నా కాళ్ళు – వెన్నలో వేడికత్తి ఆఖరి బాల్యపు రాత్రి నింగి నేలా నీరూ మూడుముక్కలాట వచ్చే పదజాలాలు రాలిపడుతున్న జలపాతాలు కూలిపోయిన ఈఫిల్ నాలి రాలిపోయిన పీసా ఆర్డండార్డండి గంటల కారు మంటల్లో పడిచచ్చాడెవడో యాంబులెన్స్ కింద స్కూటర్ చక్రంలో ఇరుక్కుపోయింది సితారా శిల్పం తల్పం మీద నాలిపడింది నాలెంటైన్ రోజునే ఎడాకులు లభ్యం పరస్పరం ఇరు భాషల్లో ద్వేషించుకొందాం శతాబ్దాల వెనక మనం విడిచిన పాద ధూళి పెనుగాలికి లేచి రేగి హీలియం – 3 వాయువవుతుంది నిధి చాలా సుఖమేనంటున్నాడు త్యాగయ్య పరదేశిని ప్రేమించాడు పురందరదాసుడు గిటారో గిలిటెనో ఏదో ఒకటి ఉండే ఉంటుందిలే

–మో